ప్రజాశక్తి

శుక్రవారం 31 జనవరి 2025

5

అనంతపురం

హంద్రీనీవా కాలువను పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

జెడ్పీ గరం గరం..!

జిల్లా పరిషత్‌లో అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల మధ్య వాడీవేడిగా వాదనలు నడిచాయి. విమర్శలు, ప్రతివిమర్శలతో గందరగోళం నెలకొంది. వీటి నడుమ ప్రజా సమస్యలపై నిర్దిష్టమైన చర్చలేవి లేకుండానే సమావేశం ముగిసింది. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నాడు జరిగింది. ఈ సమావేశానికి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, విప్ కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె.పార్థసారధి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీ మంగమ్మ మాత్రమే పాల్గొన్నారు. తక్కిన ఎమ్మెల్యేలు, ఎంపిలు గైర్హాజరయ్యారు.

మంత్రి సవిత

సమావేశంలో వాదులాడుకుంటున్న వైసిపి జెడ్పీటీసీలు, టిడిపి ఎమ్మెల్యేలు

- అధికారం Vs ప్రతిపక్షం
- సభ్యుల మధ్య వాగ్వాదం
- సమస్యలు గాలికి..
- సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు కరువు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యల కంటే అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల మధ్య వాదనలకే సమయం సరిపోయింది. అధికార టిడిపి జెడ్పీటీసీ సభ్యుల్లో ఆగళి జెడ్పీటీసీ ఒక్కరే టిడిపి తరుపు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తక్కిన వారందరూ వైసిపి నుంచి గెలుపొందినవారున్నారు. దీంతో అధికార టిడిపి ఎమ్మెల్యేలు, వైసిపి జెడ్పీటీసీల మధ్య పెద్దఎత్తున వాగ్వావాదం జరిగింది. సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంత వరకు అరుపులు, కేకలతో గందరగోళంగా మారింది. జెడ్పీటీసీలతో సమానంగా ఎమ్మెల్యేలు పోటీపడి విమర్శలకు దిగారు. ప్రభుత్వానికి మద్దతుగా మడకశిర ఎమ్మెల్యే ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి ప్రతిగా పుట్లూరు జెడ్పీటీసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేయాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదన పెట్టారు. దీనిపై ఎంఎస్.రాజు మీ ప్రభుత్వం హయాంలో ఏమి అమలు చేసారంటూ విమర్శలకు దిగారు. దీనికి వైసిపి జడ్పిటిసిలు ప్రతివిమర్శలకు దిగడంతో వివాదం చెలరేగింది. ఇది కొంతసేపటి తరువాత సద్దుమణిగాక జడ్పిటిసి సభ్యురాలు ఒకరు లేచి తమ ప్రాంతంలో పనులు చేస్తుంటే అధికార పార్టీ నాయకులు పనులు చేయించడం లేదని చెప్పారు. దీనిపైనా టిడిపి నాయకులు ప్రతిస్పందించడంతో సభలో గందరగోళం నెలకొంది. తాము ఎక్కడా పనులు ఆపడం లేదని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ మూడేళ్ల కాలంలో టిడిపి జెడ్పీటీసీ సభ్యులు ఒక్కరుంటే ఆయనకు ఏ మేరకు నిధులు కేటాయించారో చెప్పాలని ఎంపి బికె.పార్థసారధి జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను ప్రశ్నించారు. ఆయన అసమర్థత వల్ల నివేదికలు ఇవ్వడంలో జాప్యం చేయడంతో పనులు మంజూరులో ఆలస్యం జరిగిందని ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ సమాధానం ఇచ్చారు. దీనిపై విప్ కాలవ శ్రీనివాసులు స్పందిస్తూ గడిచిన ఐదేళ్లలో స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాకనే స్థానిక సంస్థలకు నిధులు కేటాయించామని, దానికి వైసిపి ప్రజాప్రతినిధులే తమ వద్దకు వచ్చి హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. హంద్రీనీవా ద్వారా పేరూరుకు ఎందుకు నీరివ్వలేదని జడ్పిటిసి సభ్యులు ప్రశ్నించారు. మధ్యలో కాలువ గట్లు తెగినందున మరమ్మతులు చేపట్టాల్సి ఉందని, ప్రతిపాదనలు పంపామని అధికారులు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో మరమ్మతులు కూడా చేపట్టకపోవడం వలనే ఈ సమస్య వచ్చిందని అధికార టిడిపి నాయకులు విమర్శించారు. ఇలా ఆద్యంతం సమావేశం మొత్తం అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల మధ్య వాదోపవాదనలతోనే సమావేశం ముగిసింది.

జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ

హంద్రీనీవా అధికారులు గైర్హాజరు

జిల్లాలో కీలకమైన సాగునీటిపై చర్చకు వచ్చినప్పుడు హంద్రీనీవా అంశాన్ని లేవనెత్తారు. ఆ సమయంలో ఆ శాఖ అధికారులు రావాలని పిలిచారు. అయితే ఏ ఒక్క అధికారి సమాధానం ఇచ్చే వారు లేకపోవడంతో చర్చ వాయిదాపడింది.

సమాధానాల్లేని ప్రశ్నలు

సమావేశంలో జెడ్పీటీసీలు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చే అధికారులే లేకుండా పోయారు. 108 వాహనాలు పనిచేయడం లేదని, ఉమ్మడి జిల్లాలో ఎన్ని పనిచేస్తున్నాయి.. ఎన్ని పనిచేయడం లేదంటూ మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మొదలుకుని ఇతర జడ్పిటిసిలు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిని అడిగారు. అవి తమ పరిధిలోకి రావని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి సమాధానం చెప్పారు. అరబిందో కంపెనీ వారి వద్దనే సమాచారం ఉంటుందని చెప్పారు. ఆరోగ్య శ్రీ కింద ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం అందివ్వడం లేదని అడిగిన ప్రశ్నకు కూడా కో ఆర్డినేటర్ నుంచి సమాధానం రాలేదు. ఇలా చాలా ప్రశ్నలకు అధికారుల నుంచి సమాధానం రాకుండానే సమావేశం ముగిసింది.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బికె.పార్థసారిధి

హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు

ఒక్కసీజన్‌లోనే పూర్తి చేస్తాం

- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధి ఆగదు
- ఐదేళ్ల వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంసం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ

హంద్రీనీవా కాలువ వెడలుప్ప పనులను ఒక్క సీజన్‌లోనే పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ఎంపి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి గురువారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉరవకొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. వజ్రకరూరు మండలం చిన్నహోతూరు గ్రామం వద్ద ఉన్న హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువలను పరిశీలించారు. ఉరవకొండ పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిన్నారు. హంద్రీనీవా కాలువ పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నుంచి జీడిపల్లి వరకు ఉన్న హంద్రీనీవా కాలువను వెడల్పు పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కాలువపై కంప చెట్లు తొలగింపు కార్యక్రమం ప్రారంభం అయ్యిందన్నారు. పూర్తిస్థాయిలో ప్రణాళికలు చేసుకుని హంద్రీనీవా కాలువను వెడల్పు చేస్తామని తెలిపారు. ఒక్క సీజన్లోనే పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించుకున్నారని తెలిపారు. జిల్లాకు ఒకవైపు నీళ్లను తీసుకొస్తూనే మరోవైపు డ్రిప్, స్ప్రింక్లర్లను అందిస్తున్నామన్నారు. డ్రిప్పుకు సంబంధించి 24 గంటల్లోనే అనుమతులు ఇచ్చేస్తున్నామని చెప్పారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిన రాష్ట్రంలో ఒక్కసారిగా అద్భుతాలు చేయడం సాధ్యమయ్యే పని కాదన్నారు. ఒక్కొక్కటి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. రాష్ట్ర ఖజానా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచేలోపు తల్లికివందనం అందిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురంలో హార్టికల్చర్ ఎయిర్‌పోర్టు వస్తే ఇక్కడికి రైతులు మేలు జరుతుందని ఆదిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఈ ఎయిర్‌పోర్టు ఉరవకొండ నియోజకవర్గంలో వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి, గుంతకల్లు ఆర్డీవో ఎబివిఎస్‌బి శ్రీనివాస్, ఏడీ ఫిరోజ్ ఖాన్, మండల ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవికుమార్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

డ్రిప్, స్ప్రింక్లర్లను అందిస్తున్న మంత్రి కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

విలేకరులపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు దుర్మార్గం

గుమ్మనూరు జయరాం క్షమపణ చెప్పాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజా సమస్యలను బహిర్గతం చేస్తూ వాటి పరిష్కారానికి వార్తలు రాసి, చూపించే విలేకరులపై బాధ్యతయుతమైన ఎమ్మెల్యే హోదాలో ఉంటూ గమ్మనూరు జయరాం చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని, తక్షణం ఆయన పాత్రికేయలకు క్షమాపణలు చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వార్త ఏదైనా రాస్తే దానిపై విబేధం ఉంటే దానిని తెలియజేసే పద్ధతులు ఉన్నాయన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విలేఖరులను ఉద్దేశించి 'రైలు పట్టాలపై పడేసే పరిస్థితి వస్తుంది' అంటూ మాట్లాడిన తీరు హేయం అన్నారు. ఒక బాధ్యతాయుత పదవిలో ఎమ్మెల్యేగా ఉండి, గతంలో మంత్రిగా పని చేసిన ఆయన ఇలా విలేకరులను బెదిరించడం సబబు కాదన్నారు. ఈ వాఖ్యల వెనుక తన అక్రమాలను ఎవరూ ప్రశ్నించ కూడదని, ప్రశ్నిస్తే అంతు చూస్తామని బెదిరింపు ఉందని భావించాల్సి వస్తుందన్నారు. తక్షణం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీడియా, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఆయన వాఖ్యలపై టిడిపి అధిష్టానం వారి వైఖరిని తెలపాలన్నారు.

హామీల అమలుకు పోరాడుతాం

వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి

ప్రజాశక్తి-గుంతకల్లు

ప్రభుత్వం ఎన్నికల హామీల అమలు చేసేంత వరకూ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నైరుతిరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుకు డబ్బులు లేవని చెపుతూ ప్రజలను దగా చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రతి ఎన్నికల ముందు ప్రజలను నమ్మించి మోసం చేయడమే సిఎం చంద్రబాబు నైజం అన్నారు. రాష్ట్రంలో అరాచకాలు, దాడులు, అమ్మాయిలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. నారాయణ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్యపై డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ స్పందించకపోవడం బాధాకరమన్నారు. జగన్ పాలనలో ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేశామని గుర్తు చేశారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ జింకల రామాంజనేయులు మాట్లాడుతూ పాత్రికేయులపై ఎమ్మెల్యే జయరామ్ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు ఎస్‌విఆర్ మోహన్, కౌన్సిలర్లు లింగన్న, చాంద్‌బాషా, నాయకులు యల్లప్ప, గిడ్డమాబు, తిక్కస్వామి, అబ్దుల్ బాసిద్, ఖలీల్, షాబుద్దీన్ పాల్గొన్నారు.

బీటీపీ కోసం జూన్‌లో పాదయాత్ర

కళ్యాణదుర్గం రూరల్ : బీటీపీ ప్రాజెక్టు కోసం జూన్‌లో పాదయాత్ర ప్రారంభిస్తామని మాజీ ఎంపి, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలపై ఊదరగొట్టిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చాక మాటలతో కాలం గడుపుతున్నారన్నారు. కార్పొరేట్‌కు కొమ్ముకాస్తున్నారని, అధిక ఫీజులతో విద్యార్థులను పీడిస్తున్నారన్నారు. బీటీపీ కాలువలను నేటికీ ప్రారంభించలేదని మండిపడ్డారు.

దారుణాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?

- నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల్సిందే..
- నేడు జిల్లాలో ప్రయివేటు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు
- ఐక్య విద్యార్థి సంఘం నాయకులు

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న ఐక్య విద్యార్థి సంఘం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నారాయణ కళాశాలలో ఫీజులు వేధింపులు తాళలేక ఓ విద్యార్థి మృతి చెందితే దానికి కారకులైన వారిని శిక్షించకుండా, ఈ దారుణాన్ని ప్రశ్నించిన విద్యార్థి సంఘం నాయకులపై కేసులు పెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్యని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. మంత్రి నారాయణపై చర్యలు తీసుకుని, ఆ విద్యా సంస్థలను సీజ్ చేయాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు గంతులు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ ఘటనపై గత 8 రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నా అటు ప్రభుత్వం, ఇటు పోలీసులు స్పందించకపోవడం శోచనీయం అన్నారు. ఫీజుల వేధింపులతోనే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు చెబుతున్నా అధికారులు వారి ఆవేదనను కనీసం పరగణలోకి తీసుకోకపోవడం విచాకరం అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేంత వరకు పోరాటం ఆగదన్నారు. ముడుపులకు కక్కుర్తి పడి ఘటనను పక్కదారి పట్టిస్తున్న ఆర్ఐఒ వెంకటరమణ నాయక్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతురాయుడు, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పథ్వి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రయివేటు విద్యాసంస్థల బంద్

విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాడు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్‌కు ఐక్య విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బంద్‌కు జిల్లాలో ఉన్న అన్ని ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

జెఎన్‌టియు ఎంఎస్‌సి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని ఎంఎస్‌సి రెగ్యులర్, సప్లిమెంటరీ ఫలితాలు గురువారం విడుదల చేసినట్లు జెఎన్‌టియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా॥ఎపి.శివకుమార్ తెలిపారు. ఫలితాల షీట్లు http://jntuaresults.ac.in వద్ద విశ్వవిద్యాలయ పరీక్షల ఫలితాల పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎమ్మెస్సీ మూడవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు, నవంబర్-డిసెంబర్ 2024 ఎమ్మెస్సీ నాల్గవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ మూక్స్ (సాంప్రదాయ మోడ్) పరీక్షలు నవంబర్ 2024 విడుదల చేసినట్లు తెలిపారు.

పివికెకెలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థుల్లో వైజ్ఞానిక ఆవిష్కరణలు, పరిశోధన ధోరణి పెంపొందించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో దోహదం చేస్తాయని జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శన్‌రావు తెలిపారు. నగర శివారులోని రుద్రంపేటలో ఉన్న పివికెకె డిప్లొమా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన రెండు రోజుల 'స్వాధ్యాయ-2025' జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ముఖ్యఅతిథిగా హాజరైన విసి ప్రారంభించారు. విసి మాట్లాడుతూ స్వాధ్యాయ అంటే స్వయంగా అధ్యయనం చేసుకోవడం అని వ్యాఖ్యానించారు. డిప్లొమా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌కు 155 ప్రాజెక్టులు వచ్చాయని, 3700 మందికి పైగా విద్యార్థులు తిలకించారని వివరించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రత్యేక అధికారి ప్రొ. శ్రీనివాసులురెడ్డి, డీన్ డా. సంతోష్‌రెడ్డి, బాలాజీ ఎంబిఎ కళాశాల ప్రిన్సిపాల్ డా॥సుబ్బారావు, అనురాగ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నమూనాలను పరిశీలిస్తున్న జెఎన్‌టియు విసి హెచ్.సుదర్శన్‌రావు

ఎపిజిబిని కడపలోనే ఉంచాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రాయలసీమ అభివృద్ధి వేదిక డా॥గేయానంద్

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తూ ఖాతాదారులు, ప్రజల ఆధరాభిమానాలు పొందిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే ఉంచాలని పలువురు వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని బ్యాంకుల విలీనం పేరుతో అమరావతికి మార్చడాన్ని వ్యతిరేకిస్తూ రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్జీవో హోంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాయలసీమ అభివృద్ధి వేదిక కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్ఎం.బాషా, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.పెద్దన్నగౌడ్, శీలా జయరామప్ప, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మల్లికార్జున, వైఎస్ఆర్‌టియు ఓబిరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. రాయలసీమ వెనుకబాటుకు ప్రభుత్వ పాలకుల విధానాలే కారణం అన్నారు. విభజన అంశాలు ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక ఒప్పందాలను తుంగలో తొక్కారని విమర్శించారు. తాగు, సాగు నీటి వనరుల్లో కోతలు విధిస్తున్నారని విమర్శించారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ అంటూ దగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమను మరింత అభివృద్ధి చేయాల్సింది పోయి ఇక్కడున్న ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించడం శోచనీయం అన్నారు. సొంత భవనంలో అధునాతన సౌకర్యాలతో కడపలో ఉన్న ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని మార్చే ఆలోచనను ప్రభుత్వాలు ఉప సంహరించుకోవాలన్నారు. కర్నూలు హైకోర్టు బెంచ్, లా కళాశాలను తరలిస్తున్నారని తెలిపారు. ఇంక రాయలసీమ వాసులుగా ఉన్న సదుపాయాలను దూరం చేస్తే సహించేది లేదన్నారు. వినతి పత్రాలతో పాలకులు స్పందించే పరిస్థితి ఉండదు కావున మిలిటెంట్ పోరాటాలకు రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శ్రీకారం చుడదామన్నారు. తొలుత ప్రజా ప్రతినిధులు, అధికారులను కలవడం, వారి అభిప్రాయాలను తెలుసుకుని పోరాట పంతాను అనుసరించి ఎపిజిబి ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగేలా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఏసురత్నం, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగేంద్ర, సిటిజన్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి ఏజి.రాజమోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, ఐలు సూర్యచంద్రయాదవ్, పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, దస్తగిరి, ఎపిజిబి ఉద్యోగ సంఘాల నేతలు రవితేజ, వైద్యనాథ్, విద్యాసాగర్, ప్రకాష్ నాయుడు గోవిందరెడ్డి, యుటిఎఫ్ నాయకులు చిత్తప్ప, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో స్వీపర్ల పని..!

చీపురుతో కళాశాల ఆవరణాన్ని శుభ్రం చేస్తున్న విద్యార్థిని

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినుల స్వీపర్ల పని చేయించడం ఎంతవరకూ సమంజసమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ ప్రశ్నించారు. త్వరలో వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థినుల చేత ప్రిన్సిపల్ సమక్షంలో కళాశాల ప్రాంగణం శుభ్రం చేయడం సబబు కాదన్నారు. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాల్సిన అధ్యాపకులు, ప్రిన్సిపల్ ఇలా విద్యార్థుల చేత స్వీపర్ల పని చేయించడం దుర్మార్గమన్నారు. వెంటనే కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేనిచో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

మండల అభివృద్ధిపై సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో మండల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఇందులో పింఛన్ల పంపిణీ, హౌస్ హోల్డింగ్, జియో ట్యాగింగ్, ఎన్‌పిసిఐ మిస్సింగ్ పర్సన్ మ్యాపింగ్, తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో విస్తరణ అధి కారి కామక్క, పరిపాలన అధికారి బి.నాగక్రిష్ణయ్య, పంచాయతీ, సంక్షేమ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వమే కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని గుత్తి ఎడిఎ వెంకటరాముడు సూచించారు. ఎడిఎ గురువారం పెద్దవడుగూరు రైతుసేవా కేంద్రంలో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇదివరకూ రైతులు పండించిన కంది పంటను దళారులకు విక్రయించి మోసపోయారన్నారు. ఇకపై అలా జరగకుండా ప్రభుత్వమే మద్దతు ధరతో కందులు కొనుగోలు చేస్తుందన్నారు. అయితే ముందుగా రైతులు సంబంధిత రైతు సేవాకేంద్రంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆ తర్వాత ఏపి మార్క్ఫెడ్ ద్వారా తేమ శాతం 12లోపు ఉంటే క్వింటా రూ. 7,550తో కొనుగోలు చేస్తారని వివరించారు. అనంతరం రైతులు తెచ్చిన కందులను తీసుకుని కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో మల్లీశ్వరి, ఎఇఒ సునీత, రజని, రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉరవకొండ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విడపనకల్లు ఏవో పెన్నయ్య సూచించారు. విడపనకల్లులోని వ్యవసాయ గోడౌన్‌లో ఏపి మార్కెట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కందులు కొనుగోలు కేంద్రాన్ని మాక్ సొసైటీ

పెద్దవడుగూరులో కందులు కొనుగోలు చేస్తున్న అధికారులు

ప్రతినిధులు భాస్కర్‌నాయుడు ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ మార్గదర్శకాలకు అనుగుణంగా మాత్రమే కందులు కొనుగోలు చేస్తారన్నారు. వారం రోజులకు రైతులకు సొమ్ము జమ చేస్తామన్నారు.

నిబంధనలు సడలించాలని మంత్రికి వినతి

కందుల కొనుగోలులో నిబంధనల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిబంధనలను సడలించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం ఇచ్చారు. నియోజకవర్గంలో కందులు, పప్పుశెనగ, వరి పండించిన రైతుల ఇబ్బందులను వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉరవకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్. మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి ఉన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రయాణం సురక్షితం : సిఐ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రహదారి నిబంధనలు పాటిస్తే ప్రయాణం సురక్షితంగా సాగుతుందని సిఐ యువరాజ్ తెలిపారు. 'జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు' సందర్భంగా గురువారం పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.జయరామరెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. సిఐ మాట్లాడుతూ స్పీడ్ లిమిట్‌తో పాటు ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్టు ధరించాలన్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని సూచించారు. అలాగే బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ ఉన్నత చదువులు చదివి సమాజ సేవకులుగా మారాలని సూచించారు. కార్యక్రమంలో ఎంవిఐ లహరి, వైస్ ప్రిన్సిపల్ శేషయ్య, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ డాక్టర్ కె. శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ర్యాలీ చేపట్టిన డిగ్రీ కళాశాల అధ్యాపకులు

రాయదుర్గం : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించా లని ఎంవిఐ విశ్వనాథరెడ్డి సూచించారు. స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో ద్విచక్ర వాహనదారులు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంవిఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోతే డ్రైవింగ్ లైసెన్స్ తాత్కాలికంగా రద్దు చేయడంతో పాటు జరిమానా విధిస్తామన్నారు. కారు యజమానులు లైసెన్స్, ఇన్సూరెన్సు పొంది ఉండాలని సూచించారు. వాహనదారులు తప్పని సరిగా రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు.

ఎంపిఇఒలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-రాప్తాడు

వ్యవసాయశాఖలో పనిచేసే ఎంపిఇఒలు ఏటా మార్చి రాగానే జీవో కోసం ఎదురుచూస్తున్నారు, ఈసారైనా కూటమి ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని ఎంపిఇఒల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ రెడ్డిప్రసాద్ కోరారు. ఆయన మాట్లాడుతూ ఎంపిఇఒలు 2015 నుంచి ప్రభుత్వానికి, రైతులకు మధ్య వారధిగా ఉంటూ వ్యవసాయానికి సంబంధించి ప్రతి పథకాన్ని రైతులకు అందజేయడంలో కీలకంగా మారారన్నారు. వారికి ఇప్పటికీ గౌరవ వేతనం పేరుతో రూ. 12వేలు, అదనంగా రూ. 3 వేలు ఇవ్వడం బాధాకరమన్నారు. కొన్ని జిల్లాల్లో అదనంగా ఇస్తున్న రూ. 3 వేలు ఇవ్వడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో చాలీచాలని వేతనం, అది కూడా నెల నెలా సక్రమంగా అందక కుటుంబ పోషణ భారమైందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఎంపిఇఒల సమస్యలు పరిష్కరించడంతో పాటు సమాన పనికి సమాన వేతనం, ప్రతి నెలా సక్రమంగా వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారుడు ఎం.నాగరాజు, జిల్లా సెక్రటరీ డి. నాగరాజు, ఎంపిఇఒలు పాల్గొన్నారు.

హమాలీ యూనియన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన హమాలీ యూనియన్ కార్యాలయాన్ని గురువారం సిఐటియు జిల్లా నాయకురాలు నాగమణి ప్రారంభించారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సిఐటియు రాష్ట్ర కమిటీ ఫిబ్రవరి 5వ తేదీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిందని అందులో వామపక్ష పార్టీల నాయకులు, రైతులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే వెలుగు వీవోఏల బకాయి గౌరవేతనాలు, ఉద్యోగులపై వేధింపులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, వీఆర్వోలపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పెన్నయ్య, ఓబులేసు, రాముడు, వన్నూరుస్వామి, చంద్రశేఖర్, హమాలీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని బి.పప్పూరులో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థులకు గురువారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం కల్పించారు. పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ కె.హాజీరా, వైద్య సిబ్బంది కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స, చర్మవ్యాధుల గురించి వివరించారు. ఈ వ్యాధి ని ప్రారంభ దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా జాగ్రత్త పడవచ్చని డాక్టర్ హాజీరా తెలిపారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్ మేరీ, పర్యవేక్షకులు శ్రీరాములు, సిబ్బంది అంజలి, ఆశా కార్యకర్తలు రామసుబ్బమ్మ, మాధవి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టుపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ హాజీరా

కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-నార్పల

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బీసీ, ఈబీసీ, రెడ్డి, కమ్మ, కాపు కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులను ప్రోత్సహించే ఉద్దేశంతో వివిధ కార్పొరేషన్ల కింద లోన్లు మంజూరు చేస్తుందని, ఫిబ్రవరి 7వ తేదీ లోపు సంబంధిత గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో గంగావతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 21- 50 ఏళ్ల లోపు బిపిఎల్ కుటుంబ సభ్యులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు సమీపంలోని సచివాలయంలో సంప్రదించాలన్నారు.

పుట్లూరు : మండలానికి 24 యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో అలివేలమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ, ఈబీసీ, రెడ్డి, కమ్మ నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. వివరాలకు సచివాలయంలో సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జిల్లా తెలుగునాడు యూనియన్ కమిటీ

ప్రజాశక్తి-అనంతపురం

ఏపి తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన యూనియన్-2025 క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ నగరంలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల నరసిం హులు, ఏపి తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పూలబొకే, శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ శాఖలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, కోశాధికారి శివయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీలు సత్యనారాయణ, శివప్రసాద్, నాగశంకర్, కిరణ్‌కుమార్, హరికృష్ణ, లావణ్య, కుమారిబాయి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, నాయకులు

పది ఉత్తమ ర్యాంకర్లకు విమానయానం

సిఎం చంద్రబాబు వద్దకు తీసుకెళ్తాం .. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ

జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాల విద్యార్థులు వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన వారికి ప్రభుత్వ ఆధ్వర్యంలో విమాన ప్రయాణ అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకెళ్లి అభినందిస్తామన్నారు. గురువారం మధ్యాహ్నం పట్టణంలోని పాతపేటలో ఉన్న జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా బాగా చదవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్నం భోజనం అందించాలని ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తింటున్న మంత్రి

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

అంగన్వాడీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల డిమాండ్ చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం అంగన్వాడీ వర్కర్లతో సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షు రాలు తిప్పేరమ్మ, బ్రహ్మసముద్రం సెక్టార్ లీడర్లు సత్యవతి, సుజాత, వేపులపర్తి సెక్టార్ లీడర్లు సుజాత, అనితమ్మతో కలిసి క్రమబద్ధీకరణ, గ్రాట్యుటీ అప్లికేషన్‌ను విడుదల చేశారు. శకుంతల మాట్లా డుతూ ప్రభుత్వం సమ్మె కాలం హామీలను నెరవేర్చకుండానే నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుంద న్నారు. దీంతో అంగన్వాడీల సమస్యలపై ఫిబ్రవరి 17, 18, 19 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలం లోని 57 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అప్లికేషన్లు విడుదల చేస్తున్న యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల

ఆధార్ ఉంటేనే ఐసిడిఎస్ పథకాలు

మండలంలోని ప్రతి అంగన్వాడీ సెంటర్లలో లబ్ధిదారులకు ఆధార్ ఉంటేనే ఐసిడిఎస్ పథకాలు ఇవ్వాలని లేకుంటే ఇవ్వద్దని ఐసిడిఎస్ సూపర్వైజర్లు రామాంజనమ్మ, కాసింబీ తెలిపారు. సెక్టార్ మీటింగ్‌లో బ్లాక్ కోఆర్డినేటర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ లబ్ధిదారులకు ఆధార్ ఉంటేనే ఐసిడిఎస్ పథకాలు అందుతాయన్నారు. నెలవారీ రికార్డుల నిర్వహణ తప్పనిసరి అన్నారు. 1వ తేదీ లోపు పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు.

యాడికిలో తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-యాడికి

ఎమ్మెల్యే జెసి.అస్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు ప్రత్యేక చొరవతో యాడికిలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. యాడికి గ్రామానికి తాగునీరు సరఫరా చేసే పైపులైన్ స్థానంలో గురువారం రుద్రమనాయుడు, సర్పంచి అనురాధ, పంచాయతీ ఈవో అశ్వత్థ నాయుడు, ఎంపిడిఒ వీర్రాజు ఆధ్వర్యంలో స్థానిక వేములపాడు రోడ్డు వద్ద ఉన్న పంప్ హౌస్ నుంచి తిప్పారెడ్డిపల్లి రస్తా వరకూ కొత్త పైపులైన్ వేయించారు. అలాగే దుర్గమ్మ గుడి నుంచి చింతవనం ఆంజనేయస్వామి ఆలయం వరకూ డ్రెయినేజీల్లో జెసిబిలతో చెత్తచెదారం, ముళ్ల పొదలు తొలగించి శుభ్రం చేయించారు. తాగునీరు, డ్రెయినేజీల సమస్యలను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్ ఆవరణలో ముళ్లపొదలు తొలగింపు

టిడిపి మండల కన్వీనర్ రుద్రమనాయుడు ఆధ్వర్యంలో జెసి అభిమాని లియో క్లబ్ అధ్యక్షుడు, విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వం సొంత ఖర్చులతో జెసిబి ఏర్పాటు చేసి స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ముళ్లపొదలు, గడ్డి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వి.ఆదినారాయణ, నీలకంఠ, గుండా నారాయణస్వామి, రామచంద్ర, సుభాన్, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటస్వామి, రవి, నాగరాజు, తిరు, శివ, కుమార్, చందు, ఫిరోజ్, నరేష్ స్కూల్ హెచ్‌ఎం నాగన్న, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత్రికేయులపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు తగదు

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ రౌడీ బుద్ధులు మరోసారి బయటపెట్టారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దాదాగాంధీ విమర్శించారు. నగరంలో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడు తూ పాత్రికేయులు తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే క్షమించేది లేదని, రైల్వే పట్టాలపై పడవేస్తానని హెచ్చరికలు జారీ చేయడం చూస్తే ఆయనకు ప్రజాస్వామ్యంపై ఏ మేరకు విశ్వాసం ఉందో అర్థం అవు తుందన్నారు. ఎమ్మెల్యే అక్రమ దందాలు చేయడం, పేకాట స్థావరాల నిర్వహణ, గుంతకల్లు నియోజక వర్గంలో ఆయన కుటుంబ సభ్యుల అరాచకాలన్నీ ప్రజలకు బాగా తెలుసు అన్నారు. మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం చంద్రబాబు ఇలాంటి వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎమ్మెల్యే జయరామ్‌పై చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

విలేకరులతో మాట్లాడుతున్న దాదాగాంధీ

సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం..

ప్రజాశక్తి-గుంతకల్లు

ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బి.శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ నుంచి మెయిన్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, ఎన్టీఆర్ కూడలి, తిలక్ నగర్ రోడ్డు మీదుగా తిరిగి పార్టీ కార్యాలయం చేరుకుంది. పార్టీ పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్ మాట్లాడుతూ 3వ తేదీ బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ర్యాలీలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు, జగ్గలి రమేష్, సురేంద్రబాబు, సభ్యులు అబ్దుల్లా, జగదీష్, షాషా, బాషా, సూరి, వెంకీ, ఓబులేసు, రాము, జాషువా, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న శ్రీనివాసులు

ఆర్టీసీ డిపోలో సమస్యలపై డిఎంకు వినతి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం ఆర్టీసీ డిపోలో అపరిష్కృతంగా నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎపి పిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎం శ్రీనివాసరావుకు వినతి పత్రం ఇచ్చారు. అందులో దాదాపు 20 డిమాండ్లను ప్రస్తావించినట్లు యూనిటీ సభ్యులు తెలిపారు. వినతి ఇచ్చిన వారిలో ఎన్‌ఎంయుఎ రీజినల్ అసిస్టెంట్ సెక్రటరీ ఎం.సిద్దేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ ఎన్.దామోదర్, డిపో ప్రెసిడెంట్ జిలాన్, కార్యదర్శి తిప్పేస్వామి, గ్యారేజీ కార్యదర్శి సతీష్‌కుమార్, ప్రెసిడెంట్ దూద్‌పీరా, ప్రచార కార్యదర్శి నఫీజ్, ఎర్రిస్వామి, రామాంజి, వలి, చంద్ర, గంగాధర్, రమణయ్య, రామాంజనేయులు, రసూల్, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

డిఎంకు వినతిఇస్తున్న యూనియన్ నాయకులు

పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని శనగలగూడూరు గ్రామంలో గురువారం ఎఇఒ హరి ఆధ్వర్యంలో పప్పుశనగ పంటలో పంటకోత ప్రయోగం చేపట్టారు. 5-5మీటర్ల విస్తీర్ణంలో పంట కోత చేపట్టగా 1.220 కిలోల దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో విహెచ్ఎ రామలక్ష్మి, విఆర్ఎ పుల్లయ్య, బీమా కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. అనంతరం గాండ్లపాడు రెవెన్యూ గ్రామంలో ఎఇఒ హరి ఆధ్వర్యంలో మహిళా రైతు జి.రమాదేవి పొలంలో 5-5మీ విస్తీర్ణంలో పంట కోత చేపట్టగా 0.920 కిలోల దిగుబడి వచ్చింది. కార్యక్రమంలో విఎఎ భార్గవి, ఎంపిఇఒ సూర్య నారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నార్పల

బుక్కరాయసముద్రం మండలంలోని బొమ్మలాటపల్లి, నార్పల గ్రామాల మధ్య ఉన్న మిట్ట వద్ద గురువారం రాత్రి ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా మహిళ తీవ్రంగా గాయపడింది. వివరాలు.. కెకె.అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీనివాస్‌మూర్తి(50) చెన్నంపల్లి క్రాస్ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌లో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. అతడు ఓ మహిళతో కలిసి ద్విచక్ర వాహనంపై నార్పల వైపు నుంచి అనంతపురం వైపు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు మిట్ట వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌మూర్తి అక్కడికక్కడే మృతి చెందగా మహిళ తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆ మహిళను 108 ద్వారా అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విద్యారంగ సమస్యలపై మంత్రికి వినతి

ప్రజాశక్తి-ఉరవకొండ

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధు, మండల అధ్యక్ష, కార్యదర్శులు నందు, హారున్ మాట్లా డుతూ విద్యాసంస్థల వేళలకు అనుగుణంగా బస్సులు నడపాలని, ఐటిఐ కళాశాల, హాస్టళ్లకు నూతన భవ నాలు, జూనియర్ కళాశాలలో ఎంపిహెచ్‌డబ్ల్యు, ఎంఎల్‌టి ఒకేషనల్ గ్రూపులు, అధ్యాపక పోస్టుల భర్తీ, చిన్నముష్టూరు మోడల్ స్కూల్‌కు శాశ్వత రోడ్డు, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. వినతి ఇచ్చిన వారిలో నాయకులు ప్రభాకర్, చిరంజీవి, సమీర్ ఉన్నారు.

మంత్రి కేశవ్‌కు వినతి ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

చట్టాలపై వివరిస్తున్న సీనియర్ న్యాయవాది హరికృష్ణ

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-గార్లదిన్నె

మహిళాచట్టాలు, న్యాయ సేవలపై గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి శివప్రసాద్ యాదవ్ హాజరై మాట్లాడారు. మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా పోటీ పడాలన్నారు. ప్రభు త్వం అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, ఆరోగ్యం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది హరికృష్ణ, పద్మజ, తహశీల్దార్ ఈరమ్మ, ఎంఇఒ తారచంద్ర నాయక్, ఈవోఆర్డీ దామోదరమ్మ, శింగనమల సిఐ కౌలుట్లయ్య, ఎపిఒ నాంచారమ్మ, ఎంపిఎం మల్లికార్జున పాల్గొన్నారు.

పాఠశాల గేటును ఏర్పాటు చేయాలి

బ్రహ్మసముద్రం : స్థానిక జడ్పీ హైస్కూల్, మండల ప్రాథ మిక పాఠశాల ప్రాంగణానికి యుద్ధ ప్రాతిపాదికన గేటు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం విద్యా ర్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాల ముందు బైఠాయించారు. అనంతరం ఎంఇఒ ఓబుళపతికి, ఎంఆర్‌సి కార్యాలయ సిబ్బందికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఎంఇఒ మాట్లాడుతూ పాఠశాలకు గేటు లేని విషయం వాస్తవమే, త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU

E.P.No: 386/2023 in A.A.No:885/2016

Between:
M/s Shriram Finance Ltd. Guntakal Branch Rep.by its spl. power of Attorney/Authorized Signatory G.Raghavendra **...Decree Holder**

And

1.B.Subbarayudu, S/o.Ramanjaneyulu R/of B,C Colony, Chinna Musturu (V) Uravakonda (M), Anantapuramu (D).
2.B.Gopal, S/o.Ramanjineyulu, R/of 12, B,C.Colony, Chinna Musturu (V), Uravakonda Mandal.

...Judgement Debtors

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి.మొత్తమును రాబట్టుటకు జె.డి.ఆర్.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు. వేలములో పాల్గొనదలచి వారు 04/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

The property situated within the limits of Chinnamusturu or Chinnamusturu Village, within the SRO of Uravakonda and RD of Ananthapuramu. The details are furnished hereunder..

Sy No. 89, **EXTENT** 2.Acres Built,
Bounded By: **East**: Chakari Chinna Pennappa Land in same S.No.89.**West**: Ramjan Sab Devineni. Narasamma Land in same S.No.**North**: Guggulla Ranganna Land.**South**: Vanka.
D.Hr.వాల్యు రూ.6,00,000/-
అమీన వాల్యు రూ.20,00,000/-

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.PRABHAKAR REDDY, Advocate, Ananthapuramu. Cell:9441380404

In The Court of The District Judge, Ananthapuramu

CMA No: 6/2024

Between:
N.Revathi **...Appellant**

V/S

P.Ramamurthy and others **...Respondents**

Notice To Respondents No:4, 6 &7

To,
R4:P.Ramamurthy S/o P.Shanthappa, aged 64 years, D.No:4-1-22, Gattu Street, Uravakonda, Ananthapuramu Dist.
R6:P.Gopinath S/o P.Shanthappa, aged 60 years, D.No:4-1-22, Gattu Street, Uravakonda, Ananthapuramu Dist.
R7:P.Ramanna S/o P.Shanthappa, aged 58 years, D.No:E/61(2), Revenue Colony, Kalyanadurgam Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 4,6 మరియు 7వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 07/02/2025వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారు వాయిదా వేసినారు.కావున ఆ రోజు మీరు స్వతహాగా లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.Nagarjuna Reddy,
Advocate for Appellant
Cell:9440874191

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE ::GOOTY

E.P No. 02/2022 0.8 65/2018

Between:
K.Sreenivasulu Achari **...Decree Holder**

And

P. Yogasaktha **...Judgement Debtor**
TO:

NOTICE TO JUDEMENT DEBTER

P. Yogasaktha, W/o Venkatachari, Hindu, Major, aged about 43 years, Fancy Store, Main Bazar, Peddavaduguru town and Mandal, Anantapur District.
Where as the decree holder has filed a execution petition against you for the sale of E.P schedule properties U/O 21 Rule 66 C.P.C basing on the decree. You are here by noticed to appear in this court in person or pleader duly instructed and able to answer all material question relating to the execution petition on 24/02/2025 at 10:30 A.M in the fore noon and that in default of your appearance on the fore said day, the above execution petition will be heard and determined in your absence.

N.Md. Ismail,M.A.B.L
Advocate for Decree holder
Gooty.

IN THE COURT OF THE IInd ADDL. JUNIOR CIVIL JUDGE,ANANTHAPURAMU

O.S.No. 1279/2023

Between:
Canara Bank (Rep by its Anthorized officer Sr.Manager Canara Bank, Garladinne Branch **...Plaintiff**

And

K.Kesavaiah **...Defendant**

NOTICE TO DEFENDANT

To,
K.Kesavaiah S/o K.Balaiah, R/of D.No:1-163, Garladinne Village & Mandal, Anantapur District.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 27-02-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

చిలమకూరి శ్రీనివాసులు, అడ్వకేట్,
అనంతపురం. సెల్:9490122008

IN THE COURT OF THE VII th ADDL. DISTRICT JUDGE, FAMILY COURT, ANANTHAPURAMU

O.S.No. 90/2023

Between:
Mannem Ramesh Naidu and another **...Plaintiffs**

And

Sourigari Tejovathi **...Defendant**

NOTICE TO DEFENDANT

To,
Sourigari Tejovathi w/o kamisetty Sai Veera Prasad R/of D/No. 4-734, 5th Road, Mahaboob Towers Anantapur City.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 17-02-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

రాచమల్లు ఎర్రిస్వామి, అడ్వకేట్,
అనంతపురం. సెల్:9440255096

IIN THE COURT OF THE SENIOR CIVIL JUDGE GOOTY

I.P. No: 08/2024

Between:
Dasari Narasimhulu **...Petitioner**

And

K Ramesh and Others **...Respondents**

Notice to the Respondant No:3 & 5

R3:K. Surendra S/o Kayapati Lakshmanna, business, resident of D.No.2/146, B.C. Colony, Bethapalli Village, Gooty Mandalam, Ananthapuram District.
R5: Reddy Boya Ajay S/o R.B. Sunkanna, business, resident of D.No.2/88, B.C. Colony, Bethapalli village Gooty Mandal Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 27-02-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

టి.ధనుంజయ, అడ్వకేట్,
గుత్తి. సెల్: 9885896307

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE,ANANTHAPURAMU

O.S. No: 187/2024

Between:
Jambalapati Adinarayana **...Plaintiff**

And

N.Ravi Reddy **...Defendant**

Notice to the Defendant

To,
N.Ravi Reddy S/o N.Rami Reddy, Business, R/ of 12-7, Sai Nagar, Ananthapuramu City.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 19-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బండారు విశ్వనాథ్, అడ్వకేట్,
అనంతపురం. సెల్:9441012298

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MEGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU

O.S. No: 1424/2023

Between:
U.Bhulakshmi **...Plaintiff**

And

B.Shobha Ram **...Defendant**

Notice to the Defendant

To,
B.Shobha Ram W/o B.Vekata Ramana, R/ of 1-85,Present D.No:1-76, Rudrampeta, Ananthapuramu Rural Mandal.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 12-03-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

జి.లక్ష్మినారాయణ రెడ్డి, అడ్వకేట్,
అనంతపురం. సెల్:9441118384

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE, ANANTHAPURAMU

I.A. No: 1338/2024 in Civil Appeal No: /2024

Between:
B.Narasamma and others **...Petitioners/Plaintiffs**

And

B.Venkatesulu and another **...Respondants/Defendants**

Notice to the Respondant No:2

R2:B.Nagaraju S/o B.Gangappa, R/ of Amidyala Village, Uravakonda Mandal, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తము 20-02-2025వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

బి.నల్లా రెడ్డి, అడ్వకేట్,
అనంతపురం. సెల్:7702983833

మహాత్ముడికి ఘన నివాళి

ఆర్ట్స్ కళాశాలలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

ప్రజాశక్తి-అనంతపురం

జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ శశాంక్ మౌళి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ గాంధేయవాదం ఎప్పటికీ అనుసరణీయమని తెలిపారు. గాంధీ పాటించిన అహింస, శాంతి విధానం ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారు. యువత గాంధీని ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కేశవులు, ఎన్ఎస్ఎస్ అధికారులు బాలాజీ, సుధాకర్, రామకృష్ణ, అధ్యాపకులు రామచంద్ర, సుగప్ప, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని నగర మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, కమిషనర్ మల్లికార్జునరెడ్డి మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అహింసా మార్గంలో పయనించి గాంధీ ఆశయాల కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ : నగరంలోని రెండో రోడ్డులో ఉన్న వైసిపి జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు గాంధీ త్యాగాలు, సేవలను, సిద్ధాంతాలను కొనియాడారు. మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల పక్షాన పోరాడటానికి వైసిపి ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, మేయరు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండ : వజ్రకరూరు మండలంలోని చాబాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఎం.జగదీష్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మగాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వీఆర్వో సురేంద్ర, వెల్ఫేర్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, డిజిటల్ అసిస్టెంట్లు నరేష్, ప్రమోద్, కళ్యాణి, జ్యోతి పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జయంతి సురేష్‌కుమార్, సభ్యులు సుదర్శన్, సుబ్రహ్మణ్యం, వెంకటరమేష్, లక్ష్మయ్యశెట్టి, లక్ష్మీనారాయణ, సూర్య సేవా సమితి ప్రతినిధులు శేఖర్, షబ్బీర్, శ్రీనివాసులు, వెంకటేశులు, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

యాడికి : స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పండితుడు దత్తుస్వామి, శేఖర్, ఆదిత్య, పవన్, విశ్వనాథ్, రాము, త్రినాథ్, రవి, ప్రదీప్ సతీష్‌బాబు పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, సిఐ ఇందిర పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. అంతేకాకుండా పోక్సో యాక్ట్, పిల్లల భద్రత, బాల్య వివాహాలు-అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్-100, రహదారి భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమావేశం

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ బాలాజీ ఆధ్వర్యంలో మండలంలోని రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి డీలర్ రేషన్‌కార్డుదారులకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ శ్వేత, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

చెడు వ్యసనాల జోలికెళ్లొద్దు

ప్రజాశక్తి-నార్పల

విద్యార్థులు చెడు వ్యసనాల జోలికెళ్లొద్దని హెడ్‌కానిస్టేబుల్ శివ హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడామైదానంలో గురువారం పోలీసులు విద్యార్థులకు దుర వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ శివ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలు, చెడు స్నేహాలు, ఆకర్షణకు గురై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక సెల్

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ కేసీ.ఐజయ్య తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా, పైపులు లీకేజీ అవుతున్నా మానిటరింగ్ సభ్యులైన శేషాచలం 94911 20803, కుళ్లాయప్ప 98668 26367, శ్రీరాములు 99898 04225 లకు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలలోపు సమాచారం ఇస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రజలు కూడా సహకరించి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

నేడు విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-ఉరవకొండ

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం చేపడుతున్న విద్యారంగ సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ పిలుపునిచ్చారు. పట్టణంలో గురువారం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు నందు, హరున్‌రషీద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సిద్ధార్థ మాట్లాడుతూ అనంతపురంలోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్యకు సంబంధం చి యాజ మాన్యంపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థల తొత్తుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్‌ను సస్పెండ్ చేయాలని, విద్యార్థి మృతిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని డిమాండ్ చేశారు.

కళ్యాణదుర్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కళ్యాణదుర్గం : నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం కేసు నమోదు, అనంతపురంలో కళాశాలను సీజ్ చేయడంలో విద్య, పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ చేపడుతున్న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నాయకులు గురువారం కళ్లకు గంతలు కట్టుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, పట్టణ అధ్యక్షుడు ధనుష్, ఎఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షులు మురళీ, హర్షవర్ధన్, నాయకులు జగదీష్, మోహన్, తరుణ్, వెంకీ, వైఎస్ఆర్ఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి షెక్షావలి పాల్గొన్నారు.

రాయదుర్గం : నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలో వారు మాట్లాడుతూ విద్యార్థి మృతికి కారణమైన నారాయణ విద్యాసంస్థను సీజ్ చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నారాయణను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వంశీ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఎన్ఎస్‌యుఐ ప్రతినిధి అనిల్‌కుమార్ తెలిపారు.

ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో వసంతబాబు

పారదర్శకంగా ఈ క్రాప్ నమోదు

ఆర్డీవో వసంతబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఈ క్రాప్ నమోదును పారదర్శకంగా చేపట్టాలని ఆర్డీవో వసంతబాబు ఆదేశించారు. కందు కూరులో సాగు చేసిన వేరుశనగ పంటను గురువారం ఆయన పరిశీలించి ఈ క్రాప్ నమోదు చేప ట్టారు. ఈ క్రాప్ నమోదు ఎలా చేస్తారనే విషయాలపై రైతులకు వివరించారు. పట్టాదారుని పేరు, 1-బి, సర్వే నంబర్లు, సాగుచేసిన పంట విస్తీర్ణం సక్రమంగా ఆన్‌లైన్‌లో పొందుపరిచి పంట సాగుపై స్పష్టత తెలియజేసేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాలకిషన్, ఏవో, ఎఇఒలు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-తాడిమర్రి

ఉత్తమ అధికారులుగా అవార్డు పొందిన వారిని గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గోపాలరెడ్డి, ఎంపీడీవో రంగారావు, ఎపిఒ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట : ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన తహశీల్దార్ బి. బాబురావును గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య, మాజీ సర్పంచి బి. ప్రసాద్, సింగల్ విండో అధ్యక్షులు పి రామాంజులు రెడ్డి వాల్మీకి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డి ఆనంద్ పాల్గొన్నారు

మలేరియాపై ప్రజలకు అవగాహన అవసరం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా యూనిట్ అధికారి ఓబులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

మెటీరియల్ పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

ప్రజాశక్తి-రాయదుర్గం

డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి జడ్పీ హైస్కూల్‌లో గురువారం 37 మంది పదో తరగతి విద్యార్థులకు పులకుర్తి విద్య, సంక్షేమ ట్రస్ట్ ద్వారా హెచ్ఎం మరియమ్మ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ బాధ్యులు తిప్పయ్య, ప్రకాష్, షాకీర్, రాము, శ్రీరామ్ మాట్లాడుతూ ట్రస్టు ఆధ్య ర్యంలో భవిష్యత్తులో గ్రామీణ విద్యాభివృద్ధికి తమవంతు సాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, జ్యోతిర్మయి, ఓబుళపతి, స్వామినాథ్‌రెడ్డి, జ్యోత్స్న, ముత్తమల్, అనిత, ఓబులేసు, సిద్దయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ బసవరాజు, వైస్ ఛైర్మన్ భాగ్యమ్మ, మంజు విద్యార్థులు పాల్గొన్నారు.

3న సామూహిక అక్షరాభ్యాసం

రాయదుర్గం : పట్టణంలోని సరస్వతీ శిశు మందిరంలో ఫిబ్రవరి 3వ తేదీ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల కమిటీ అధ్యక్షులు ధనార్జన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 3-5 ఏళ్ల లోపు పిల్లలను తీసుకొస్తే శారద ట్రస్ట్ నిర్వాహకులు అర్జునానంద చేతుల మీదుగా పిల్లలకు అక్షరా భ్యాసం చేయిస్తామని తెలిపారు. హెచ్ఎం వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

రేపు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

ప్రజాశక్తి-హిందూపురం

ఉన్నత ప్రమాణాలను, సదుపాయాలను విద్యార్థినులకు అందించడమే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రగతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ, స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సదుపాయాలపై డిగ్రీలో ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ కోర్సుల గురించి అవగాహన కోసం 'ఓపెన్ డే' పేరుతో ఫిబ్రవరి 1వ తేదీన కళాశాలలోని సీనియర్ ఇంటర్ విద్యార్థులకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థినులు, తల్లిదండ్రులను, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులను కళాశాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. కళాశాలలోని అత్యాధునిక ప్రయోగశాలలు, కంప్యూటర్ విద్య, జెకెసి, లాంగ్వేజ్ ల్యాబ్స్ తో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి, స్పోర్ట్స్ సెంటర్లను విద్యార్థినులు సందర్శించే విధంగా ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఉన్నత విద్యార్హతలు, విశేషమైన అనుభవం కల్గిన అధ్యాపకుల బోధన వలన కళాశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నదని పేర్కొన్నారు. హాస్టల్ వసతితో పాటు, దాతల సహకారంతో ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని, మినరల్ వాటర్ సదుపాయాన్ని ఏర్పాటుచేశామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను, మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందించడంలో ఎస్కే యూనివర్సిటీలోనే కాకుండా, రాష్ట్రస్థాయిలోనే ఎంతో పేరు కల్గిన తమ కళాశాలను సందర్శించి, వాస్తవాలను పరిశీలించాలని విద్యార్థినులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ సూచించారు.

వైసిపి ఎంపిపిల సంఘం జిల్లా కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అనుబంధ ఎంపిపిల సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.హేమలత, రాష్ట్ర అడహక్ కమిటీ సభ్యులుగా జి.వరలక్ష్మి, ఎన్.వెంకటనారాయణ, జి.ఉమాదేవి, జిల్లా అడహక్ కమిటీ సభ్యులుగా ఎం.భవాని, బి.మాధవి, ఆర్.రమావత్‌దేవి, జి .విశాలాక్షిల ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం వెన్నపూస రవీంద్రారెడ్డిని శాలువా తో సత్కరించారు. పంచాయతీరాజ్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

నూతనంగా ఎన్నికైన వైసిపి ఎంపిపిల సంఘం జిల్లా కమిటీ